ఒత్తిడి లేని విద్యతోనే ఉద్యోగం!



బీటెక్ పూర్తిచేసి చిన్నపాటి ఉద్యోగం సంపాదించడానికే అభ్యర్థులకు అంతగా కాలం కలిసిరాని ఈ రోజుల్లో.. ప్రాంగణ ఎంపికల్లోనే ఏడాదికి రూ.50 లక్షల ప్యాకేజీతో బంపర్ ఆఫర్ సాధించింది హైదరాబాద్ జేఎన్‌టీయూలో సీఎస్ఈ చదువుతున్న చల్లా సాయికృతి. మరి ఇది తనకు ఎలా సాధ్యమైందో.. ఇందుకోసం ఎలా కష్టపడిందో తన మాటల్లోనే తెలుసుకుందామా..

'చిన్నప్పటి నుంచి హైదరాబాద్‌లోనే చదివాను. నాన్న మహీధర్ ప్రాజెక్ట్ మేనేజర్‌గా పని చేస్తున్నారు, అమ్మ ఉషారాణి గృహిణి, అక్క సుచిత కూడా సాఫ్ట్‌వేర్ రంగంలోనే ఉంది. మానసికంగా నా ఎదుగుదలలో వారి ముగ్గురి పాత్ర చాలా కీలకం. ఇంట్లో ఎప్పుడూ చదువు, చదువు అని ఒత్తిడి పెట్టేవారు కాదు. మా అంతట మేమే ఇష్టంగా చదువుకునేలాంటి వాతావరణం కల్పించేవారు. మార్కుల వేట కాకుండా, ఫలితంతో సంబంధం లేకుండా మన వంతు మనం పూర్తిస్థాయిలో కృషి చేయాలి అన్నట్టుగా అమ్మానాన్నలు నేర్పించారు. వారి వల్లనే ఎటువంటి సవాలు అయినా సులువుగా స్వీకరించడం అలవాటైంది.

● పదో తరగతిలో 10 పాయింట్లు వచ్చాయి. ఇంటర్‌లో 985 మార్కులు తెచ్చుకున్నాను. ఎంసెట్‌లో 186 ర్యాంకు రావడం వల్ల ఐఐటీ మద్రాస్‌లో సివిల్ ఇంజినీరింగ్ సీటు వచ్చింది. కానీ సాఫ్ట్‌వేర్ రంగం మీద ఆసక్తితో జేఎన్‌టీయూలో సీఎస్ఈలో చేరాను. కోడింగ్ అంటే ఇష్టం, చిన్నప్పటి నుంచి ప్రాబ్లమ్ సాల్వింగ్ నచ్చుతుంది.

● బీటెక్ మొదటి ఏడాది సెమిస్టర్‌లో ఉన్న సబ్జెక్టులు మాత్రమే చదివాను. రెండో సంవత్సరం వాటితోపాటు యుడెమీలో 'డేటా స్ట్రక్చర్స్' కోర్సు చేశాను. ఇది ప్రాథమిక అంశాలు నేర్చుకునేందుకు బాగా సాయపడింది. పోర్షన్ ఏదీ పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు చదివేసుకునేదాన్ని. మూడో సంవత్సరం నుంచి ప్రాంగణ ఎంపికలు మొదలయ్యాయి. అదే సమయంలో మా కాలేజీ ద్వారానే అందుబాటులో ఉన్న మెంటర్‌షిప్ ప్రోగ్రామ్‌లో చేరి ప్రోగ్రామింగ్ అసైన్‌మెంట్లు చేస్తూ వచ్చాను. ప్రతి రెండు వారాలకు ఒక సమస్య ఇచ్చి సాల్వ్ చేయమనేవారు. వారు ఇచ్చేవే కాకుండా ఇతర ప్లాట్‌ఫామ్స్ ద్వారా కూడా సొంతంగా కొన్ని సమస్యలు పూరిస్తూ వచ్చాను.

● మా మావయ్య ఉదయ్ భాస్కర్‌రెడ్డి ఫిజిక్స్ అధ్యాపకులుగా పనిచేస్తున్నారు, ఆయనే నా మెంటార్. ఏం చదవాలి, ఎలా చదవాలనేది చెబుతూ ఉండేవారు. స్కూల్లో ఉన్నప్పుడు మరీ పుస్తకాలకు అతుక్కుపోవడం అంటూ ఉండేది కాదు. వీలైనంతగా ఆటలకు సమయం ఇచ్చేదాన్ని. ఇష్టంగా బ్యాడ్మింటన్ ఆడేదాన్ని. నా చిన్నప్పటి నుంచి ఎప్పుడూ ట్యూషన్‌కి అంటూ వెళ్లిందే లేదు! అలా ఎప్పుడూ చదువుకే సమయం ఇవ్వడానికి అమ్మ వ్యతిరేకం. అందుకే స్కూల్ తర్వాత నచ్చినపని చేసేదాన్ని. దీని వల్ల ఎప్పుడూ ఒత్తిడి అనేది లేదు. కాలేజీలో చేరాక ఇవాళ తరగతులు జరగవు అని తెలిసినప్పుడు వెళ్లకుండా ఇంట్లోనే ఉండి చదువుకునేదాన్ని. దీని వల్ల చాలా సమయం మిగిలేది. ఆ టైమ్‌నంతా సన్నద్ధతకు ఉపయోగించుకునేదాన్ని.

● ఎన్ని ప్రశ్నలు చేశాం అనేది కాకుండా ఎన్ని రకాలైన ప్రశ్నలు నేర్చుకున్నాం అనే విషయంపై ఎక్కువ ఫోకస్ చేశాను. స్నేహితులతో కలిసి టేక్‌యూ ఫార్వర్డ్ అనే యూట్యూబ్ చానెల్ ఫాలో అవుతూ కోడింగ్ సాధన చేశాను. వీటివల్ల దాదాపు ప్రతి టాపిక్ కవర్ అవుతుంది. సమస్య చూడగానే కొంత సమయం పెట్టుకుని ఆలోపు సాల్వ్ చేయడానికి ప్రయత్నించేదాన్ని. అప్పటికీ రాకపోతే అప్పుడు మాత్రమే జవాబు చూసేదాన్ని. చేసినవి మళ్లీ మర్చిపోకుండా అప్పుడప్పుడూ రివైజ్ చేస్తూ లాజిక్‌ను గుర్తుచేసుకుంటూ ఉండేదాన్ని. ఇవన్నీ బాగా సహాయపడ్డాయి.

● 4వ ఏడాది మొదటి నుంచి ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లలో పాల్గొనడం మొదలుపెట్టాను. అదే సమయంలో ఒక నెల ఐఐటీ చెన్నైలో ఇంటర్న్‌షిప్ చేశాను. తర్వాత మా కాలేజీకి ఒరాకిల్ సంస్థ వచ్చింది. ఆ ఇంటర్వ్యూలో ఏడాదికి రూ.19 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం సాధించాను. ఆ తర్వాత మళ్లీ డీఈషా కంపెనీకే ఇంటర్వ్యూకి హాజరయ్యాను. ఈ సంస్థ వచ్చే వారం ముందు మాకు చెప్పారు. మంచి అవకాశం కావడంతో అప్పటి నుంచి బాగా సన్నద్ధమయ్యాను. చేసిన ప్రాబ్లమ్స్ రివిజన్ చేయడం, కోర్ సబ్జెక్టులు బాగా చూసుకోవడం వంటివి చేశాను.

ఇంటర్వ్యూ ఇలా.. ముఖాముఖి మొత్తం మూడు రౌండ్లు జరిగింది. మొదట ఆన్‌లైన్ టెస్ట్ కాలేజీలోనే పెట్టారు. ఆప్టిట్యూడ్, టెక్నికల్ అంశాల మీద పరీక్ష జరిగింది, ఒక కోడింగ్ ప్రశ్న ఇచ్చారు. దాని దగ్గర టైమ్ సరిగ్గా మేనేజ్ చేయడం వల్ల అన్నీ బాగా రాయగలిగాను. తర్వాత రౌండ్‌లో అల్గారిదమ్స్ నుంచి రెండు ప్రశ్నలు అడిగారు, కోర్ సబ్జెక్టుల మీద ఫోకస్ చేశారు. ఆపైన రౌండ్‌కి ఆఫీస్‌కి వెళ్లాం. అక్కడ ప్రశ్నల కఠినత్వం పెరిగింది, ఇన్‌డైరక్ట్‌గా అడిగారు. నిజానికి నేను ఒకటి రెండు ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదు కూడా. కానీ వీలైనంత వరకూ జవాబు చెప్పడానికి ప్రయత్నించాను. మనం ఎంత సరైన ఆన్సర్ ఇస్తున్నాం అనేదానికంటే ఎంతగా ప్రయత్నిస్తున్నాం అనేది ముఖ్యం. అలాగే అనుకుని బాగా ప్రయత్నించాను. కానీ కొంచెం ధీమా తగ్గిందనే చెప్పాలి. నాతోపాటు ఆఖరి రౌండ్‌కు హాజరైన ఐదుగురిలో నేను మాత్రమే సెలక్ట్ కావడం చాలా ఆశ్చర్యంగానూ ఆనందంగానూ అనిపించింది.

ఇంకా..

1. కాలేజీలో చేరిన మొదట్లో నేను నోట్సు రాసేదాన్ని కాదు.. కానీ తర్వాత ఫ్రెండ్స్‌ను చూసి రాయడం అలవాటు చేసుకన్నా. మన చేతితో స్వయంగా రాసిన విషయాలు ఎక్కువ కాలం గుర్తుంటాయని ఒక ప్రొఫెసర్ చెప్పిన మాటలతో ఆ అంశానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం మొదలుపెట్టాను.
2. కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టులు రాసేటప్పుడు మెటీరియల్ చాలా ఎక్కువ దొరుకుతుంది, ఏది ఎంతవరకూ చదవాలి అనేది గమనించుకోవాలి. నేనైతే ఆన్‌లైన్ మెటీరియల్ కొన్ని టాపిక్స్ కోసం చూసినా.. అధికశాతం టెక్స్ట్ బుక్‌లో చదవడానికే ప్రాధాన్యం ఇచ్చాను.
3. స్కూల్‌లో ఉన్నప్పటి నుంచి ఇంగ్లిష్ పుస్తకాలు, పెద్దయ్యాక నవలలు చదవడం అలవాటయ్యింది. ఏదైనా కొత్త పదం కనిపిస్తే అర్థం తెలుసుకుని గుర్తుపెట్టుకునేదాన్ని. దానివల్ల భాషా పరిజ్ఞానం అభివృద్ధి చెందింది.
4. ఇంటర్వ్యూ సమయంలో ఎదుటివారు ఏం అడుగుతున్నారు అనే అంశంపై పూర్తిగా ఏకాగ్రత పెట్టడానికి ప్రయత్నించాను, వీలైనంత వరకూ అక్కడ ఉండటానికే చూశాను. నిజానికి నాకు ఉన్న అనుభవం రెండు ఇంటర్వ్యూలే. కానీ ఆ రెండింటిలోనూ విజయం సాధించడం సంతోషంగా ఉంది.
5. ప్రశ్న అర్థం కాకపోతే మొహమాట పడకుండా మళ్లీ అడిగి నిర్ధరించుకున్నాను. ముఖాముఖికి వెళ్లేముందే కోర్ సబ్జెక్టులు బాగా చదివాను.
6. ఇంట్లో మంచి వాతావరణం ఉంటే విద్యార్థులు ఒత్తిడి లేకుండా చదవగలరు అనడానికి నేనే మంచి ఉదాహరణ. ఎవరికైనా సరే ఓపికతో ప్రయత్నిస్తే తప్పక విజయం లభిస్తుంది. ప్రస్తుతం నా ధ్యాస మొత్తం ఈ జాబ్ మీదనే ఉంది. అందులో చేరాక ఉన్నత చదువుల గురించి ఆలోచిస్తా!

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

రైల్వేలో 9,000 టెక్నీషియన్ పోస్టులు

దేశవ్యాప్తంగా అన్ని రైల్వే రీజియన్లలో భారీగా కొలువుల భర్తీకి రంగం సిద్ధమైంది. వివిధ విభాగాల్లో మొత్తం 9,000 టెక్నీషియన్ పోస్టుల భర్తీకి రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు సంక్షిప్త ఉద్యోగ ప్రకటనను విడుదల చేసింది.

● టెక్నీషియన్ గ్రేడ్-I సిగ్నల్: 1,100

● టెక్నీషియన్ గ్రేడ్-III: 7,900

వయసు: 01-07-2024 నాటికి టెక్నీషియన్ గ్రేడ్-I సిగ్నల్ పోస్టులకు 18-36 ఏళ్లు; టెక్నీషియన్ గ్రేడ్-III పోస్టులకు 18-33 ఏళ్ల మధ్య వయసు ఉండాలి. **దరఖాస్తు ఫీజు:** ఎస్సీ, ఎస్టీ, మాజీ సైనికోద్యోగులు, మహిళలు, ట్రాన్స్‌జెండర్, మైనారిటీ, ఈబీసీ అభ్యర్థులకు రూ.250. ఇతరులకు రూ.500.

ఎంపిక: ఫస్ట్ స్టేజ్ సీబీటీ-1, సెకండ్ స్టేజ్ సీబీటీ-2, కంప్యూటర్ బేస్డ్ ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభం: 09-03-2024.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 08-04-2024.

గమనిక: రీజియన్ల వారీ ఖాళీలు, విద్యార్హత, రాత పరీక్ష, సిలబస్ తదితర పూర్తి వివరాలు త్వరలో విడుదలకానున్నాయి. **వెబ్‌సైట్:** https://indianrailways.gov.in/

ఏపీలో అసిస్టెంట్ కెమిస్ట్‌లు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏపీ గ్రౌండ్ వాటర్ సర్వీసులో 4 అసిస్టెంట్ కెమిస్ట్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: ఎంఎస్సీ (కెమిస్ట్రీ/ అప్లైడ్ కెమిస్ట్రీ) లేదా డిగ్రీ (కెమికల్ ఇంజినీరింగ్/ కెమికల్ టెక్నాలజీ).

వయసు: 01/07/2024 నాటికి 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియన్సీ టెస్ట్, ధ్రువపత్రాల పరిశీలన ఆధారంగా.

దరఖాస్తు రుసుము: రూ.370. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులకు రూ.250.

ఆన్‌లైన్ దరఖాస్తు తేదీలు: 01/04/2024 నుంచి 21/04/2024 వరకు.

వెబ్‌సైట్: https://psc.ap.gov.in/

లైబ్రేరియన్ కొలువులు

ఏపీపీఎస్‌సీ ఏపీ మెడికల్ అండ్ హెల్త్ సబార్డినేట్ సర్వీసులో 4 లైబ్రేరియన్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: మొదటి లేదా ద్వితీయ శ్రేణిలో ఎంఏ/ ఎంఎస్సీ/ ఎంకాం, ఎంఎల్ఐఎస్సీ డిగ్రీ (బయాలజీ), కంప్యూటరైజ్డ్ డేటాబేస్ పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు.

వయసు: 01/07/2024 నాటికి 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియన్సీ టెస్ట్, ధ్రువపత్రాల పరిశీలన ఆధారంగా.

దరఖాస్తు రుసుము: రూ.370. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులకు రూ.250.

ఆన్‌లైన్ దరఖాస్తు తేదీలు: 27/03/2024 నుంచి 16/04/2024 వరకు.

వెబ్‌సైట్: https://psc.ap.gov.in/

ప్రవేశాలు

ట్రిపుల్ఐటీలో డ్యూయల్ డిగ్రీ

హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ- డ్యూయల్ డిగ్రీ (బీటెక్, ఎంఎస్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. యూజీఈఈ 2024 ద్వారా అడ్మిషన్లు పొందవచ్చు.

మొత్తం సీట్ల సంఖ్య: 105.

ప్రోగ్రామ్ వ్యవధి: అయిదేళ్లు.

బీటెక్: ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్

ఎంఎస్ (రిసెర్చ్): ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్, కంప్యూటేషనల్ నేచురల్ సైన్సెస్, కంప్యూటింగ్ అండ్ హ్యూమన్ సైన్సెస్.

అర్హత: జూన్ 2024 నాటికి మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులతో 12వ తరగతి ఉత్తీర్ణత. **ఎంపిక:** యూజీఈఈ 2024, ఇంటర్వ్యూ ఆధారంగా.

దరఖాస్తు రుసుము: రూ.2,500. మహిళలకు రూ.1250.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 01-04-2024.

ప్రవేశ పరీక్ష తేదీ: 04-05-2024.

ఇంటర్వ్యూ తేదీలు: 11 నుంచి 13-06-2024 వరకు. **వెబ్‌సైట్:** https://ugadmissions.iiit.ac.in/ugee2024/

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

స్టాక్ మార్కెట్ మేనేజ్‌మెంట్

సంస్థ: గ్రోత్‌క్లూస్
స్టైపెండ్: నెలకు రూ.1,000-4,000
దరఖాస్తు గడువు: మార్చి 13
అర్హతలు: ఫైనాన్షియల్ లిటరసీ, మార్కెటింగ్, సేల్స్ నైపుణ్యాలు
☛ internshala.com/i/3b1387

పాఠశాల స్థాయిలో..

1. గ్రాఫిక్ & క్రియేటివ్ డిజైన్

స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 27
అర్హతలు: అడోబ్ ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రో నైపుణ్యాలు
☛ internshala.com/i/947a3a

2. అకడమిక్ కంటెంట్ క్రియేషన్

స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 27
అర్హతలు: అకడమిక్ కంటెంట్ క్రియేషన్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/5f7c48

3. వీడియో ఎడిటింగ్/ వీడియో మేకింగ్

స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 27
అర్హతలు: అడోబ్ ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రో, ఫైనల్ కట్ ప్రో, వీడియో ఎడిటింగ్, వీడియో మేకింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/b05d60

డిజిటల్ మార్కెటింగ్

సంస్థ: చెగ్ ఇండియా
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 27
అర్హతలు: కంటెంట్ రైటింగ్, క్రియేటివ్ రైటింగ్, డిజిటల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ రాయడం, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్ నైపుణ్యాలు
☛ internshala.com/i/b29fe0

హ్యూమన్ రిసోర్సెస్

సంస్థ: నెక్స్ట్ యూ ల్యాబ్స్
స్టైపెండ్: నెలకు రూ.3,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 27
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడంలో నైపుణ్యం
☛ internshala.com/i/94769e

యాంకరింగ్ అండ్ రిపోర్టింగ్

సంస్థ: బాలీగ్రాడ్ స్టూడియోజ్
స్టైపెండ్: నెలకు రూ.10,000-12,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 25
అర్హతలు: యాక్టింగ్ ఆడిషన్, యాంకరింగ్, క్రియేటివ్ రైటింగ్, ఇంగ్లిష్, హిందీ మాట్లాడటం, రాయడం, రిపోర్ట్ రైటింగ్, వీడియో మేకింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/ef81e4

ఫొటోగ్రఫీ

సంస్థ: కొక్కు ప్రొప్‌టెక్
స్టైపెండ్: నెలకు రూ.2,500
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 29
అర్హతలు: అడోబ్ ఫొటోషాప్, ఫొటోషాప్ లైట్‌రూమ్ సీసీ, ఫొటోగ్రఫీ నైపుణ్యాలు
☛ internshala.com/i/f8213e

మెషిన్ లెర్నింగ్

సంస్థ: అవారి
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 27
అర్హతలు: డేటా అనలిటిక్స్, డేటా సైన్స్, డీప్ లెర్నింగ్, మెషిన్ లెర్నింగ్, నాచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, పైథాన్, ఆర్ ప్రోగామింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/2d3a56

లీడ్ జనరేషన్

సంస్థ: పీవైజడ్ఏక్యూఎల్
స్టైపెండ్: నెలకు రూ.2,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 27
అర్హతలు: డిజిటల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/2d41da

హైదరాబాద్‌లో

డిజిటల్ మార్కెటింగ్

సంస్థ: రైట్‌ఫాంట్ డిజిటల్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 27
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం
☛ internshala.com/i/ac98de

హ్యూమన్ రిసోర్సెస్

సంస్థ: కెల్టన్ టెక్ సొల్యూషన్స్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 27
అర్హతలు: ఇంగ్లిష్ రాయడం, మాట్లాడటం, ఎంఎస్-ఎక్సెల్
☛ internshala.com/i/afd74c

ఫ్లట్టర్ డెవలప్‌మెంట్

సంస్థ: రెహ్లట్ ఆన్‌లైన్ సర్వీసెస్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 27
అర్హతలు: డార్ట్, ఫైర్‌బేస్, ఫ్లట్టర్, రెస్ట్ ఏపీఐ నైపుణ్యాలు
☛ internshala.com/i/813011

సినిమాటోగ్రఫీ

సంస్థ: ఎడ్యుకేస్ ఇండియా
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 26
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రో, ఫొటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, వీడియో మేకింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/c723e9

పీజీటీకి అర్హత ఉందా?

బీఈడీని రెగ్యులర్‌గానూ (2019–2021), పీజీని దూరవిద్యలోనూ (2020–2022) చేశాను. పీజీటీకి అర్హులని కానని కొందరంటున్నారు. డీఎస్సీలో నాకు అర్హత ఉంటుందా?

- బి.నీలిమ

ఒకే సమయంలో రెండు డిగ్రీలు చదివితే, ఆ రెండు డిగ్రీలూ చెల్లుబాటు అవుతాయా? అనే సందేహం చాలా సంవత్సరాలుగా చాలామందిని వేధిస్తూనే ఉంది. ఈ సందేహాన్ని నివృత్తి చేస్తూ ఏక కాలంలో రెండు డిగ్రీలు చదవడానికి వెసులుబాటు కల్పించే నిబంధనలను యూజీసీ 2022-23 విద్యా సంవత్సరం నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. గతంలో కొన్ని నియామక సంస్థలు రెండు డిగ్రీలు ఏక కాలంలో చదివినప్పటికీ, అవి ఒకటి రెగ్యులర్, మరొకటి దూరవిద్య ద్వారా అయితే ఆ రెండు డిగ్రీలనూ పరిగణనలోకి తీసుకొనేవి, ఉద్యోగావకాశాలు కల్పించేవి. కొన్ని సందర్భాల్లో మాత్రం దరఖాస్తు నింపేటప్పుడు రెండు డిగ్రీలు చదివిన కాలాన్ని ఒకే సంవత్సరంలో పేర్కొంటే, కంప్యూటర్ పోర్టల్‌లో ఎర్రర్ మెసేజ్ వచ్చే అవకాశం ఉంది. ఇప్పుడు యూజీసీ అధికారికంగా అనుమతి ఇచ్చినందున భవిష్యత్తులో ఈ సమస్య కూడా పరిష్కారం కావొచ్చు. మీరు టెట్‌లో ఉత్తీర్ణత సాధించి ఉంటే, స్కూల్ అసిస్టెంట్, పీజీటీ ఉద్యోగాలకు అర్హురాలిని అన్న నమ్మకంతో ఉద్యోగ సన్నద్ధత మొదలు పెట్టండి. ఒకవేళ ఒకే సమయంలో చదివిన రెండు డిగ్రీలూ చెల్లుబాటు కావేమో అన్న సందేహం ఇంకా మిమ్మల్ని ఇబ్బంది పెడుతూవుంటే.. ఉద్యోగ ప్రయత్నాలు చేస్తూనే మరో పీజీని దూరవిద్య ద్వారా పూర్తిచేసే ప్రయత్నం చేయండి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

అమృతారా.. క్రెడిట్ ఆఫీసర్?

ఉన్నత విద్యావంతులకు పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ) ఆహ్వానం పలుకుతోంది. ఈ సంస్థ 1025 పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. వీటిలో వెయ్యి క్రెడిట్ ఆఫీసర్ ఉద్యోగాలున్నాయి. పరీక్ష, ఇంటర్వ్యూలతో నియామకాలుంటాయి. ఎంపికైనవారు సుమారు రూ.70వేల వేతనంతో కెరియర్ ప్రారంభించవచ్చు!



దరఖాస్తుకు చివరి తేదీ: ఫిబ్రవరి 25.
పరీక్ష తేదీ: తర్వాత ప్రకటిస్తారు.
వెబ్‌సైట్: www.pnbindia.in/

ప్రత్యేక సేవల నిమిత్తం బ్యాంకులు విడిగా ప్రకటనలు విడుదల చేస్తుంటాయి. ఇందుకోసం భిన్న విద్యార్హతలు అవసరమవుతాయి. ఇటీవల వెలువడిన క్రెడిట్ ఆఫీసర్స్ నోటిఫికేషన్ ఆ తరహాదే. కొన్ని విభాగాల్లో ఉన్నత విద్య అభ్యసించినవారు వీటికి అర్హులు.

ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహిస్తారు. పరీక్ష వ్యవధి 2 గంటలు. మొత్తం 150 ప్రశ్నలు వస్తాయి. వీటికి 200 మార్కులు. పరీక్ష రెండు భాగాలుగా ఉంటుంది. పార్ట్-1లో రీజనింగ్ 25, ఇంగ్లిష్ లాంగ్వేజ్ 25, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ నుంచి 50 చొప్పున ప్రశ్నలు వస్తాయి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.. తప్పు సమాధానానికి పావు మార్కు తగ్గిస్తారు. పార్ట్-2లో ప్రొఫెషనల్ పరిజ్ఞానాన్ని తెలుసుకోవడానికి 50 ప్రశ్నలు వస్తాయి. ఒక్కో ప్రశ్నకు 2 చొప్పున వీటికి వంద మార్కులు. తప్పు సమాధానానికి అర మార్కు తగ్గిస్తారు.

ఇంటర్వ్యూకి..

అభ్యర్థులు ప్రతి విభాగంలోనూ అర్హత మార్కులు పొందడం తప్పనిసరి. పార్ట్-1లోని అంశాల వారీ అర్హత మార్కులు పొంది, మొత్తం పరీక్షలోనూ నిర్దేశిత కటాఫ్ కంటే ఎక్కువ మార్కులు వస్తేనే పార్ట్-2 మూల్యాంకనం చేస్తారు. అర్హత, కటాఫ్ మార్కులను బ్యాంకు నిర్ణయిస్తుంది. పార్ట్-1లో అర్హత సాధించి, పార్ట్-2లో మెరిట్‌లో నిలిచినవారికి ఇంటర్వ్యూకు ఎంపిక చేస్తారు. దీనికి 50 మార్కులు. ఇందులో అర్హత పొందాలంటే ఎస్సీ, ఎస్టీలు 45 శాతం (22.5) మార్కులు సాధించాలి. మిగిలినవారికి 50 శాతం (25) మార్కులు రావాలి. ఇలా అర్హులైనవారి జాబితాకు వారు పార్ట్-2లో పొందిన మార్కులు కలిపి మెరిట్, రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగానికి ఎంపిక చేస్తారు.

ఆర్థిక వ్యవహారాలు

క్రెడిట్ ఆఫీసర్ హోదాతో విధుల్లో చేరినవారు బ్యాంకు ఆర్థిక వ్యవహారాలు చూసుకుంటారు. రుణాల మంజూరీలో వీరి సేవలు కీలకం. వీరికి రూ.36,000 మూల వేతనం లభిస్తుంది. డీఏ, హెచ్ఆర్ఏ, ఇతర ప్రోత్సాహకాలతో సుమారు రూ.70 వేల వేతనం అందుకోవచ్చు. విధుల్లో చేరినవారు మూడేళ్లు కొనసాగడం తప్పనిసరి. ఇందుకోసం రూ.లక్ష విలువైన ఒప్పంద పత్రం సమర్పించాలి. క్రెడిట్ ఆఫీసర్, బ్యాంకు పీవో రెండూ సమాన హోదా (స్కేల్-1) ఉద్యోగాలే. స్పెషలిస్టు సేవల నిమిత్తం వీరిని బ్యాంకు కార్యకలాపాల్లో వినియోగిస్తారు. వీరు మూడేళ్ల అనుభవంతో ఇతర బ్యాంకుల్లో స్కేల్-2 క్రెడిట్ ఆఫీసర్ ప్రకటన వెలువడినప్పుడు దరఖాస్తు చేసుకుని తక్కువ వ్యవధిలోనే మెరుగైన స్థాయికి చేరుకోవచ్చు.

పోస్టు: ఆఫీసర్ క్రెడిట్
ఖాళీలు: 1000. వీటిలో యూఆర్ 400, ఓబీసీ 270, ఈడబ్ల్యుఎస్ 100, ఎస్సీ 152, ఎస్టీ 78 ఉన్నాయి.
విద్యార్హత: సీఏ లేదా సీఎంఏ(ఐసీడబ్ల్యుఏ) లేదా సీఎఫ్ఏ(యూఎస్ఏ) లేదా ఫైనాన్స్ ముఖ్య స్పెషలైజేషన్‌గా రెండేళ్ల ఎంబీఏ/పీజీడీఎం కోర్సులో 60 శాతం మార్కులు పొందాలి. పార్ట్ టైం, దూరవిద్య, కరస్పాండెంట్ విధానంలో చదివినవారికి అవకాశం లేదు.
వయసు: జనవరి 1, 2024 నాటికి 21 నుంచి 28 ఏళ్లలోపు ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు గరిష్ఠ వయసులో మినహాయింపు లభిస్తుంది.
ఫీజు: ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.59. మిగిలిన అందరికీ రూ.1180.

ప్రశ్నలు ఈ అంశాల్లో...

రీజనింగ్: డైరెక్షన్లు, బ్లడ్ రిలేషన్లు, కోడింగ్-డీకోడింగ్, సిలాజిజం, డేటా సఫిషియన్సీ, ఇన్‌పుట్-అవుట్‌పుట్, సీటింగ్ అరేంజ్‌మెంట్, పజిల్స్, స్టేట్‌మెంట్లు... వీటిని బాగా చదవాలి.

ఇంగ్లిష్: రీడింగ్ కాంప్రహెన్షన్, ఫ్రేజ్ రీ అరేంజ్‌మెంట్, వర్డ్ రీ అరేంజ్‌మెంట్, వర్డ్ యూసేజ్, సెంటెన్స్ బేస్డ్ ఎర్రర్స్, స్పెలింగ్ ఎర్రర్, ఫ్రేజ్ రీప్లేస్‌మెంట్, ఇడియమ్స్ అండ్ ఫ్రేజెస్, సెంటెన్స్ రీ అరేంజ్‌మెంట్, వన్ వర్డ్ ఇన్ఫరెన్స్ అంశాల్లో ప్రశ్నలుంటాయి.

క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్: నంబర్ సిస్టం, సింప్లిఫికేషన్, పర్సంటేజ్, రేషియో అండ్ ప్రపోర్షన్, సగటు, కాలం-పని, కాలం-వేగం-దూరం, లాభ-నష్టాలు, బారు వడ్డీ, చక్రవడ్డీ, డేటా ఇంటర్‌ప్రిటేషన్, సంభావ్యత, ప్రస్తారాలు-సంయోగాలు.

పార్ట్–2: బిజినెస్ ఫైనాన్స్, బ్యాంకింగ్ అండ్ ట్రేడ్ ఫైనాన్స్, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, క్వాంటిటేట